610) శంకరాభరణం

ప॥ మిగిలిన దేమిక మీదట దేహికి । అగపడు వొక పడెడన్నంబు ॥

చ॥ రతి బగటివెలుగు రాత్రిచీకటికి । సతము గాదు అది సరికి సరి ।
అతిభోగములకు నార్జించుటకును । చతురపుసంపద సరికి సరి ॥

చ॥ అలయపథ్యమున కౌషధము గొనుట । చలువకు వేడికి సరికి సరి ।
నిలచినపుణ్యము నిండుబాపములు । జలువు వెలపులకు సరికి సరి ॥

చ॥ మహి మరణములకు మరి పుట్టుగులకు । సహజ మందరికి సరికి సరి ।
యిహమున శ్రీవేంకటేశ్వరు డాత్మకు । సహకారి యతడు సరికి సరి ॥